01ATP22_01ATP22.qxd 22-01-2023 PM 10:53 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 23 జనవరి 2023 | పేజీలు : 04

# అనంతపురంలో 10కె రన్

- పాల్గొన్న వివిధ దేశాల నుంచి 230 మంది






10కె రన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం ←
మాట్లాడుతున్న మాంఛోఫేర్రర్ →



రన్‌లో పాల్గొన్న దృశ్యం

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం, 2023 జనవరి 22 అనంతపురం అల్ట్రా మారథాన్ యొక్క ఎనిమిదవ ఎడిషన్ 2023 జనవరి 22న అనంతపూర్ 10కె రన్, కమ్యూనిటీ రన్‌తో ప్రారంభమైంది. అనంతపురం జిల్లా కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన 10కె రన్‌ను సూపరింటెంఎడంట్ ఆఫ్ పోలీస్ పక్కీరప్ప, ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్, జువాన్ మాన్యయెల్ వైరా (అల్ట్రారన్నర్) కవిసి ప్రారంభించారు. అనంతపురం 10కె రన్ మొదటి ఎడిషన్ గొప్ప విజయాన్ని సాధించింది. స్పెయిన్, జర్మనీ, భారతదేశానికి చెందిన 230 మంది రన్నర్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాలలో ఆర్డిటి చేస్తున్న పనికి మద్దతుగా సంఘీభావం తెలుపుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం గురించి పోలీస్ సూపరింటెండెంట్ పక్కీరప్ప మాట్లాడుతూ.. మొదటిసారి, మనకు అనంతపునరం టౌన్‌లో అనంతపూర్ 10కె రన్ జరుగుతుంది. దీనిని సాధ్యం చేసినందుకు నేను జట్టును అభినందిస్తున్నాను. ఆర్డిటి గ్రామీణ వర్గాల సంక్షేమం కోసం అనేక రంగాలలో పని చేస్తోంది. ప్రతి ఒక్కరూ సంఘీభావ రన్‌లో చేరడం నాకు సంతోషంగా ఉంది అన్నారు. 10కె రన్ తరువాత, 120 మంది అల్ట్రా మారథాన్ రన్నర్లు, మద్దతుదారులు, 111 మంది విద్యార్థులు కలిసి ఉదయం 10 గంటలకు అనంతపూర్ స్పోర్ట్స్ విలేజ్‌లో కమ్యూనిటీ రన్ 5కి.మీ దూరం పరుగెత్తారు. ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ అనంతపపురం అల్ట్రా మారాథోన్, 10కె రన్‌ల గురించి మాట్లాడుతూ.. ఈ పరుగు ప్రారంభించిన కారణం ఏమిటంటే, వ్యక్తులను, సంస్కృతులను ఒకచోట చేర్చడం, అలాగే ఒకరికొకరు సంఘీభావం చూపుతూ, పరుగును మన జీవితంలో భాగంగా ప్రోత్సహించడం, ఇక్కడికి వచ్చిన రన్నర్లందరికీ ధన్యవాదాలు, వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

**అనంతపూర్ 10కె రన్ గురించి :**

అనంతపూర్ 10కె రన్ అనేది వివిధ దేశాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని కొన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ఒకచోట చేరి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాలలో ఆర్డిటి చేస్తున్న పనికి మద్దతుగా సంఘీభావం తెలుపుతూ నిర్వహజంచిన పరుగు.

**అనంతపూర్ కమ్యూనిటీ రన్ గురించి :**

అనంతపూర్ స్పోర్ట్స్ విలేజ్ (ఎవిఎస్)లో జరిగిన అంతపూర్ కమ్యునిటీ రన్ అనే రిలే పరుగులో అల్ట్రా మారథాన్‌లో పాల్గొనే వారితోపాటు ఆర్డిటి సమ్మిళిత ఉన్నత పాఠశాలల వికలాంగ విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

**రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు గురించి :**

రూరల్ డెవపల్‌మెంట్ ట్రస్టు (ఆర్‌డిటి) అనేది 1969 నుంచి భారతదేశంలోని గ్రామీణ వర్గాల మధ్య జీవన నాణ్యతను మెరుగు పర్చడానికి పని చేస్తున్న ఒక ప్రభుత్వేతర సంస్థ, పిల్లలు, మహిళలు, వైకల్యాలున్న వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. ఆర్డిటి నాణ్యమైన విద్య, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రులు, గృహాలు, మౌలిక సదుపాయాల కల్పన, ఆరోగ్యకరమైన వాతావరణానికి ప్రాధాన్యతనిస్తూ రూపొందించిన సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుంది. ఇది క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పిల్లల సామర్థ్యాన్ని మెరుగు పర్చడానికి కూడా తోడ్పడుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనే 3,700 గ్రామాలలో ఆర్డిటి పని చేస్తోంది.

**మరింత సమాచారం, గ్రాఫిక్ అవసరాల కోసం దయచేసి సంప్రదించండి :**

ఆర్నెస్ట్ అభిషేక్, కమ్యునికేషన్స్ మేనేజర్, మీడియా, ప్రచార అధికారి, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు 9487904247కు సంప్రదించాలని కోరారు.

## నిధులు కేంద్ర ప్రభుత్వానివి...
# ప్రచారం రాష్ట్ర ప్రభుత్వానిది

- కేంద్ర సమాచార శాఖ మంత్రి దేవాన్ష్ చౌహాన్



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సమాచార శాఖ మంత్రి దేవాన్ష్ చౌహాన్

**పుట్టపర్తిటౌన్, జనవరి 22, ప్రభాతవార్త**

రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పథకాలకు మరియు సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంటే రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తమ పేర్లతో ప్రచారం చేసుకుంటున్నదని కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి దేవాన్ష్ చౌహాన్ పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తిలోని సాయి అరామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి జిల్లాలో రెండు రోజల పర్యటనలో తనకు పలు విషయాలు తెలిశాయని, కేంద్రం మంజూరు చేస్తుంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రి పేరు మార్చి తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారే కానీ, చేస్తున్న అభివృద్ధి ఏమీ లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు, దిగువ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధికి ఏమాత్రం పొంతన లేదని, గరీబ్ కళ్యాణ్ ద్వారా ఒక్కోక్క ఇంటికి రూ.1,80,000లను కేంద్ర మంజూరు చేస్తుంటే వాటిని తాము అమలు చేస్తున్నట్లు జగనన్న గృహాల పేరు పెట్టుకోవడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఆరోగ్య సురక్ష బీమా క్రింద కేంద్రం రూ.5 లక్షలు ఇస్తుండగా, తమ పథకమని చెప్పుకోవడం సమంజసంగా లేదని, అన్నయోజన ద్వారా ఉచిత బియ్యం ఇస్తుంటే రాష్ట్రం ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ పంపిణీలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్రం ఇస్తున్న నిధులు ప్రక్కదారి పడుతున్నాయని, శ్రీసత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి వందల కోట్లు కేంద్రం మంజూరు చేస్తే స్థానిక ప్రజా ప్రతినిధులు, తమ పథకాలుగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వాలంటీర్ల ముసుగులో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నాశనం చేస్తున్నదని, అన్ని రకాలుగా ప్రజలను ప్రక్కదోవ పట్టిస్తోందన్నారు. రాష్ట్రంలో వాలంటీర్లు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలుగా మారారని, ప్రభుత్వం ద్వారా జీతాలు చెల్లిస్తుంటే పార్టీ కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారన్నారు. భారతీయ జనతాపార్టీ సంఘటన కార్యకర్తల ద్వారా హిందూపురం పార్లమెంట్‌లో బిజెపి పార్టీని అభివృద్ధి పరుస్తామన్నారు. అంతకుమునుపు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని పలు కులసంఘాలు కేంద్ర మంత్రిని కలిశారు. బెస్త సేవా సంఘంతో పాటు కురుబ సంఘ: నాయకులు, వడ్డెర్ల సంఘం, గిరిజనులు మరియు ఈడిగ కులస్తులు కేంద్ర మంత్రిని కలసిన వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఐజెయు జాతీయ కమిటీ సభ్యుడు శ్రీనివాసులు విలేకరుల సమస్యలను వినతి పత్రం రూపంలో మంత్రికి వివరించారు. బెస్త సేవా సంఘం తరఫున మాజీ మున్సిపల్ ఛైర్మన్ బెస్తచలపతి, సంఘం అధ్యక్షులు జ్యోతి చంద్రశేఖర్, కురుబ సంఘం నాయకుడు సామకోటి ఆదినారాయణ, శివానంద, ఈడిగ కుల సంఘం నాయకుడు నీళ్ళ రమణలతో పాటు పలు కుల సంఘాల నాయకులు మంత్రిని కలిశారు.

# రైతుల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం

- ఎంపి రంగయ్య, ఎమ్మెల్యే వైవిఆర్



సమావేశంలో ఎంపి రంగయ్య మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జనవరి 22 ప్రభాతవార్త**

రాష్ట్రంలో రైతుల సంక్షేమమే పరమావధిగా జగనన్న ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ధీటుగా నిలుస్తోందని అనంతపురం ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిలు పేర్కొన్నారు. స్థానిక మార్కెట్‌యార్డులో ఆదివారం మార్కెట్‌కమిటీ నూతన చైర్మన్‌గా చెవుల సునీలాయాదవ్, వైస్‌చైర్మన్‌గా నాగిరెడ్డితో పాటు కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. అంతకుముందు బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడతూ రైతల సంక్షేమానికి జలకళ, రైతుభరోసా, తదితర పథకాలు అమలు చేస్తోందన్నారు. అదేవిధంగా రైతులు పండించిన పంటలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేస్తోందన్నారు. కార్యకర్తల కృషి కారణంగానే జగనన్న ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పార్టీలో కష్టించి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు వస్తుందన్నారు. అదేవిధంగా రైతులకు అవసరమయ్యే విత్తనాలు రాయితీ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోమారు ప్రజలు ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చెర్మన్ వరలక్ష్మియాదవ్, జెడ్‌పిటిసి రాధికాయాదవ్, ఎంపిపి విశాలాక్షి, పామిడి ఎంపిపి భోగాతి మురళీమోహన్‌రెడ్డి, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్లు చెన్నకేశవరెడ్డి, మల్లయ్యయాదవ్, జెడ్‌పిటిసిలు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షలు

- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి



అభ్యర్థుల హాల్ టికెట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

**అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అనంతపురం, గుత్తి రీజనల్ పరిధిల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షలకు 22,808 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. అనంతపురంలో 34 పరీక్ష కేంద్రాలు, గుత్తిలో 13 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 24,055 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా ఇందులో 22,808 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మిగిలిన 1247 మంది గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు నిర్వహించడానికి గట్టి చర్యలు తీసుకున్నామన్నారు. తాను కూడా పలు పరీక్ష కేంద్రాలని తనిఖీ చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి వెళ్లే ముందు క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగుస్తాయని, ఇందుకు కృషి చేసిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్ల పరిస్థితి ఎలా ఉందో.. ఎపిలో వైసిపి ప్రభుత్వ పరిస్థితి అలా ఉంది

- వైసీపీకి వ్యతిరేక శక్తులు అన్ని కలవాలి - పొత్తులు పవన్‌కళ్యాణ్ నిర్ణయిస్తారు - సినీ నటులు నాగబాబు వెల్లడి





పిఏసి సభ్యులు నాగబాబు రోడ్లను పరిశీలిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి ఎలా ఉందో ప్రభుత్వ పాలన కూడా అలాగే ఉందని జనసేన పిఏసి సభ్యుడు నాగబాబు అన్నారు. అనంతపురంలో పర్యటనలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా తాడిపత్రి రహదారిని పరిశీలించారు. ధ్వంసమైన చెరువు కట్ట రోడ్డులో శ్రమదానం కోసం ఏర్పాటు చేస్తున్నారు. రోడ్డు మరమ్మత్తు శ్రమదానం కోసం నాగబాబు పిలుపునివ్వడంతో ప్రభుత్వ అధికారులు నిన్నటి నుంచి హడావిడిగా ధ్వంసమైన చెరువు కట్ట రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా నాగబాబు మీడియాతో మాట్లాడుతూ.. రోడ్డు ఎలా ఉన్నాయో.. రాష్ట్ర పరిస్థితి అలాగే ఉందని ఎద్దేవా చేశారు. జనసైనికులురోడ్డు వేస్తారని వైసీపీ ప్రభుత్వం వెంటనే పనులను మొదలు పెట్టిందన్నారు. వారాహి యాత్ర ఎక్కడ నుంచి ప్రారంభిస్తారో.. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ నిర్ణయిస్తారని నాగబాబు తెలిపారు. డెమొక్రసీలో ఇల్లీగల్ చట్ట వ్యతిరేక పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఎవరైనా ఎప్పుడైనా చేయవచ్చు అన్నారు. పొత్తుల గురించి మాట్లాడే సమయం ఇప్పుడు కాదన్నారు. సభలు, సమావేశాలు జరగకుండా ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ ఒకటిపై హైకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం, పోలీసులు ఇబ్బందులు పెట్టినంత మాత్రాన తమ కార్యక్రమాలు ఆగవని నాగబాబు స్పష్టం చేశారు. వైసీపీ వ్యతిరేక శక్తులన్ని ఏకాం కావాలి అప్పుడే వైసీపీ అరాచకాలు, దౌర్జన్యాలను అడ్డుకోగలం. ఎవరెవరు కలుస్తామన్నది భవిష్యత్తులో నిర్ణయిస్తామని, ఇప్పటికైతే బిజెపితో కలిసే ఉన్నామన్నారు. రోజా వ్యాఖ్యలపై రియాక్ట్ కావాల్సిన అవసరం లేదన్నారు. వారు భవిష్యత్తులో ఉంటారో లేదో అనే అనుమానం వారికుందన్నారు. పవన్‌కళ్యాణ్ వారాహి వాహన యాత్ర నిబంధనల ప్రకారమే ఉటుందన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించము, కానీ జనం వస్తే ఎవరు ఆపలేరు కదా.. మమ్మల్ని అడ్డుకుంటే పవన్ కళ్యాణ్ పాదయాత్ర చేస్తారు. అప్పుడు పరిస్థితి ఇంకా దారుణంగా ఉంటుందని జనసేన నేత నాగబాబు పేర్కొన్నారు.

# మహోన్నత వ్యక్తిత్వం మనసున్న మహా మనిషి మానవతా అమర్‌నాథ్‌రెడ్డి

**అనంతపురం టౌన్, జనవరి 22 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లా వైద్య రంగంలో వెనుక బాటుతనం సాగు తాగునీరు దొరకని పరిస్థితులు అన్ని వెరసి పేదరికం తాండవిస్తున్న రోజుల్లో అనంతపురంలో ఎందరో మహానుభావులు అనేక సమస్యలపై ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే ఇప్పుడు నడుస్తున్న యాంత్రిక యుగంలో రకరకాల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో తీవ్రమైన గాయాలపాలై శరీరంలో రక్తం పోయి సరైన సమయంలో రక్తం దొరకక ఎందరో అభాగ్యులు మరణించిన సందర్భాలు అనేకం. రోగికి ఆపదలో రక్తం దొరకక ఆసుపత్రులలో డాక్టర్లు రక్తం కావాలి మీరు ఎవరైనా రక్తం ఇవ్వండి అని రోగి బంధువులకు విన్నవించిన బంధువులు కూడా బంధాన్ని మరిచి రక్తం దానం చేయడంలో వెనకడుగు వేసిన సందర్భాలు అనేకం జరిగి రోగి మరణించిన సందర్భాలు అనేకం ఇలా రక్తదానం చేయడానికి ముందుకు రాని రోజుల్లో రక్తం దానం గురించి రక్తదానం చేయడానికి రక్తం ఆవశ్యకతను ప్రజల్లో విస్తృతంగా అవగాహన చైతన్యం కల్పించిన స్ఫూర్తిదాత తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి రక్తదానం గురించి ఒక ఉద్యమ స్ఫూర్తితో పనిచేసిన అమర్‌నాథ్‌రెడ్డి రచించిన మేరా భారత్ మహాన్ పుస్తక ఆవిష్కరణ సభ అనంతపురం పట్టణంలో స్థానిక ఎన్జీఓ హోంలో జరిగింది. అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కన్నీళ్లకు కష్టాలకు దశాబ్దాల క్రితం అనంతపురం జిల్లా నెలవు ఉమ్మడి అనంత జిల్లాలో ఆపదలో రక్తం దొరకని రోజుల్లో గత 30 సంవత్సరాలుగా రక్తదాన ఆవశ్యకతను శుభకార్యాలు అశుభ కార్యాలు సభలు సమావేశాలలో మొక్కవోని దీక్షతో నిర్మోహమాటంగా రక్తదానం గురించి ప్రజల్లో చైతన్యం నింపిన మహా మేధావి మహా మనిషిని మనస్సున్న మనిషిని సభలో వక్తలు కొనియాడారు. అన్నింటికీ మించి ఆయన హేతు వాదని ఎన్నో మూఢాచారాలను పేద తరగతి ప్రజల స్థితిగతులపై అంటరానితనంపై తన వాదాన్ని వినిపించి పేదలపై జరిగే దురాగతాలను తనదైన శైలిలో తన జీవితకాలం పోరాడిన మహా వ్యక్తిగా భావితరాల వారికి ఆదర్శప్రాయుడని స్ఫూర్తి దాతగా ఆధునిక ప్రజా రచయితగా అనేక పుస్తకాలు ఆవిష్కరించిన ప్రజా రచయిత అని ఈ రకంగా సమాజానికి సేవలందించిన నిరాడంబర వ్యక్తిని అన్నిటికీ మంచి మహా రక్తదాతగా 74 సంవత్సరాలు వయస్సులో తన జీవిత కాలంలో 45 సార్లు రక్తదానం చేసి రక్తదానం పట్ల అర్ధరాత్రి, అపరాత్రి అనే సమయం చూసు కోకుండా ఆపదలో రక్తం దొరకని సమస్య తో రక్తం దొరకక ప్రాణాపాయం ఎవరికి సంభవించకూడదని ^ఎ ద ఎా డ ు మధ్యతరగతి వాడు ధనికుడు అనే తేడా లేకుండా రక్తదానం పట్ల ఉదాత్తమైన ఆశయంతో పని చేస్తున్న అమర్‌నాద రెడ్డి లాంటి వ్యక్తి అనంతపురం జిల్లాలో జన్మించడం ఒక వరమని సభకు హాజరైన ఎంతో మంది సీనియర్ సిటిజన్లు స్లాగించారు. మానవత స్వచ్ఛంద సంస్థను స్థాపించి రక్తదానం పట్లనే కాకుండా అనేక సమస్యలపై తనదైన శైలిలో శాంతియుత ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తున్న అమర్‌నాథ్‌రెడ్డి ఎందరికో అనంతపురం జిల్లా స్ఫూర్తి దాయకమైన వ్యక్తిగా మన్ననలు పొందడం సంతోషమని ఈనాడు రక్తదానం పట్ల యువతలో నిరక్షరాస్యులలో సైతం రక్తదానం గురించి చైతన్యం తీసుకొచ్చిన మహామేధావని పేర్కొన్నారు. ఈ సభలో విరసం రచయిత శశికళ వేలూరు జయచంద్ర కవి రచయిత వేలూరు యం.గన్న, సిపిఎం నేత రాంభూపాల్, మానవతా కో కన్వీనర్ సలీం మాలిక్, జెన్నే గణేష్, బావకాటి రాఘవేంద్రలు, పెద్ద ఎత్తున కవులు, కళాకారులు, వివిధ రంగాల మేధృావులు అమర్‌నాథ్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



మానవతా కన్వీనర్ తరిమెల అమర్‌నాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న అభిమానులు



మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రతిభా రాజీవ్ పురస్కారం అందించిన చిత్రం

# హరినామస్మరణతో మారుమోగిన అశ్వత్థం

-ఘనంగా మొదటి వారం తిరుణాల ప్రారంభం



**పెద్దపప్పూరు, జనవరి 22 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పవిత్రపుణ్యక్షేత్రం శ్రీఅశ్వత్థనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదు (ఆదివారాలు) వారాల పాటు మిగతా 2లో...

← శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

02ATP22_02ATP22.qxd 22-01-2023 PM 11:11 Page 1



## టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి



టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

**తాడిపత్రి అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త**

టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య, పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆదివారం టిడ్కో ఇళ్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లను కట్టిస్తామని ఒక్కొక్క లబ్ధిదారునితో 5 వేలు, 25 వేలు, లక్ష రూపాయలు కట్టించుకున్నారని, సింగిల్‌బెడ్ రూం, డబుల్ బెడ్‌రూం, త్రిబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇసా_్తమని చెప్పి డబ్బులు కట్టించుకోవడం జరిగిందన్నారు. ఆ ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోపు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆయా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు కేటాయించాలన్నారు. టిడ్కో గృహాల్లో మౌళిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులను ఆదుకోవాలన్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు పట్టణాల్లో ఒక సెంటు బదులు రెండు సెంట్లు మంజూరు చేయాలని, గ్రామాల్లో మూడు సెంట్లు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి రామాంజి, సాదక్‌వలి, రత్నమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో మాఘమాసం పూజలు





శివున్ని,అమ్మవారిని అలంకరించిన దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జనవరి 22 ప్రభాతవార్త**

పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. మాఘమాసం మొదటిరోజు పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు అభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలు, రుద్రాక్షమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారు, అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## ఫిబ్రవరి 5 తర్వాత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు

**- ఏపిరెవెన్యూ ఉద్యోగుల సంఘం జేఏసి నాయకులు**

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో**

ఫిబ్రవరి 5 తర్వాత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదని ఏపి రెవెన్యూ ఉద్యోగుల సంఘం జెఏసి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. అనంతపురం జిల్లా కార్యక్రమంలో భాగంగా ఉద్యోగుల సంఘం నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఐఆర్ పెంచి ఫిట్మెంట్ తగ్గించిన దాఖలాలు లేవన్నారు. కొందరు నాయకులు ఉద్యోగులను పలుచన చేసేలా మాట్లాడుతున్నారని, జనంలో మమ్మల్ని తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన జీతభత్యాలు పెండింగ్ డిఏలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సీఎం జగన్ చెప్పినట్లు బకాయిలు ఇవ్వలేదని, ఇంకా ఎన్ని రోజులు తాము నిరీక్షించాలని ప్రశ్నించారు. తాము గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, గౌరవంగా తమకు రావాల్సిన బకాయిలని అడుగుతున్నామన్నారు. వేరే రాష్ట్రాల్లో మాత్రం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నారని దీనిపై ప్రభుత్వం మాత్రం క్లారిటీ ఇవ్వడం లేదన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్నారు. ఏమైందని బొప్పరాజు ప్రశ్నించారు. ఫేషియల్ యాప్ తీసుకొని రావడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అయితే దానికి డివైజ్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తమ వ్యక్తిగత అంశాలకు భంగం కలిగించే విధంగాస్మార్ట్‌ఫోన్లను ఉపయోగించాలనడం సరైంది కాదన్నారు. ఉద్యోగ సంఘాల్లో ఐక్యత లేదన్న దాంట్లో నిజం లేదని, ఉద్యమం వస్తే అందరూ కలిసి పోరాడుతామని స్పష్టం చేశారు.

## 25న శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి విగ్రహప్రతిష్ఠ

**యాడికి, జనవరి 22 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఈ నెల 25వతేదీన శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు, గ్రామస్తులు తెలిపారు. ఈ నెల 23న గణపతిపూజ, గంగపూజ, దీక్షాహోమం, అంకురార్పణ, మహామంగళహారతి, 24న చండీహోమం, దీక్షాహోమం, గ్రామోత్సవం, 25న యంత్రప్రతిష్ఠాపన, బింబ ప్రతిష్ఠాపన, ప్రాణప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్య క్రమానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## గృహప్రవేశానికి హాజరైన సాయిప్రతాప్‌రెడ్డి



గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

**యాడికి, జనవరి 22 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఆదివారం జరిగిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి, కర్నూల్ జిల్లా బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరుడు కాటసాని శేఖర్‌రెడ్డి హాజరయ్యారు. తూట్రాళ్లపల్లి సర్పంచు సంజీవరాయుడు, వైకాపా నాయకుడు రామసుబ్బయ్యల ఆహ్వానం మేరకు వారి సోదరుడు వెంకటరమణ నూతన గృహప్రవేశానికి వారు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. తమపై ప్రత్యేక అభిమానంతో విచ్చేసిన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి, కాటసాని శేఖర్‌రెడ్డిలకు కుటుంబసభ్యులు, వైకాపా అభిమానులు ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత కంటివైద్యశిబిరానికి విశేష స్పందన



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**యాడికి, జనవరి 22 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఆదివారం నంద్యాల శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి దాదాపు 200 మంది హాజరైనట్లు వైకాపా మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు తెలిపారు. వైద్యశిబిరానికి హాజరైన వారికి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 50 మందిని శస్త్రచికిత్సల కోసం బస్సులో నంద్యాలకు తీసుకెళ్లినట్లు బొంబాయి రమేష్‌నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఆది, కేశవ్, రామ్మూర్తి, ప్రకాష్, దీప, తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకం విద్యార్థుల సంపద





ఇంటాక్ కన్వీనర్ ఆర్.రామ్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

**అనంతపురం కల్చరల్, జనవరి 22 ప్రభాతవార్త**

ఇంటాక్ అనంతపురం ఇష్టర్ ఆదివారం 7, 8, 9 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం నిర్వహించింది. ఖానా ఖజానా అన్న అంశంపై చిత్రలేఖనం, వ్యాసంపై విద్యార్థుల తమ ప్రతిభను చూయించారు. అనంతపురం రోటరీ పాఠశాలలో ఆదివారం అనంతపురంలో ఇంటాక్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థులు తమ నైపుణ్యం ద్వారా తమ ఊహకు సంబంధించి ఇచ్చిన అంశాన్ని చక్కగా చిత్రించడం జరిగింది. ఈ కార్యక్రమం ఇంటాక్ కన్వీనర్ ఆర్.రామ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఇంటాక్ సభ్యులు పూర్వపు కన్వీనర్ ఏజి వేణుగోపాల్ గత ఇరవై సంవత్సరాల సేవను ప్రశంసించారు. అభినందించారు. అలాగే ఇంటాక్ కన్వీనర్ ఆర్.రామకుమార్ కూడా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ సభ్యులు పతికి రమేష్ నారాయణ, బిజె.గుప్తా, కెవి.రమణ, కంబదూరు నబిరసూల్, రవీంద్రారెడ్డి, కృష్ణమూర్తి, యాడికి సూర్యనారాయణరెడ్డి, గంగిరెడ్డి, అశ్వర్థరెడ్డి, ఆర్.గురూజీ, జూటూరు షరీఫ్, బాషా, గోవిందరాజులు తదితరులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**యాడికి, జనవరి 22 ప్రభాతవార్త**

మండలంలోని చింతలాయపల్లి గ్రామానికి చెందిన రామాంజులరెడ్డి (39) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మోటర్‌సైకిల్ అదుపుతప్పి కిందపడిన సంఘటనలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు రామాంజులరెడ్డి మోటర్‌సైకిల్‌లో యాడికి నుండి తన స్వగ్రామమైన చింతలాయపల్లి గ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో వీరన్నపల్లి గ్రామ సమీపంలో మోటర్‌సైకిల్ అదుపుతప్పి కిందపడ్డాడు. గమనించిన స్థానికులు అతన్ని ఇంటికి చేర్చారు. అయితే ఆదివారం తెల్లవారుజామున చెవి నుండి రక్తం స్రవించి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. పోలీసులు వివరాలు నమోదు చేసుకుని ప్రాథమిక విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు.

## అధైర్య పడకండి అండగా నేనుంటా....

**- మాజీ మంత్రి పల్లె భరోసా**



కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న పల్లె

**ఓబుళదేవరచెరువు, జనవరి 22, ప్రభాతవార్త**

అధైర్య పడకండి అన్ని వేళలా అండగా నేనున్నాంటూ మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని మిట్టపల్లిలో పల్లె వీరాభిమాని, తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కుళ్లాయప్పనాయుడు అనారోగ్యంతో భాదపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పల్లె మిట్టపల్లికి చేరుకుని కుళ్లాయప్ప భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ 5 వేలు ఆర్థిక సాయం అందచేసి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ సీనియర్ కార్యకర్త కుళ్లాయప్పనాయుడు మృతి చెందడం బాధకరం అన్నారు. పార్టీ పట్ల అంకితం భావంతో పనిచేసే ఇలాంటి కార్యకర్త మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని కుళ్లాయప్ప కుటుంబానికి ఎటువంటి ఇబ్బంది తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని పల్లె పార్టీ శ్రేణులను ఆదేశించారు. పల్లె వెంట టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులునాయుడు, నాయకులు సుధాకర్, నాగరాజు, గంగప్ప తదితరులు ఉన్నారు.

## నేడు పాలపాటిదిన్నె ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం



దేవరింటి భాస్కర్‌రెడ్డి

**నల్లచెరువు, జనవరి 22, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి పుణ్యక్షేత్రమైన ఆలయ నూతన మండలి ప్రమాణ స్వీకారం చేయబోతున్న దేవరింటి భాస్కర్‌రెడ్డిని ఆలయ ఈఓ రామాంజినేయులు, దేవాదయా శాఖ ఇన్స్‌పెక్టర్ నరసింహరాజు ఆధ్వర్యంలో నూతన పాలన మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించబడును. ఈ ప్రమాణస్వీకారానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరుగుతుందని ఆలయ ఈఓ తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం పాలక మండలి చైర్మెన్‌ల సభ్యులచే ప్రమాణం చేయిస్తారని, ఈ కార్యక్రమానికి యావన్మంది భక్తాధులు విరివిగా పాల్గొనాలని తెలిపారు.

## చంద్రబాబు నాయుడు కృషి ఫలితమే కియా



చంద్రబాబునాయుడు కృషికి ఆనందం వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

**నంబులపూలకుంట, జనవరి 22, ప్రభాతవార్త**

తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు పట్టుదలతోనే కియా కార్ల పరిశ్రమ ఏర్పాటైందని, ఈ సంస్థలకు అవార్డులు రావడం గర్వకారణమని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు. 2023 సంవత్సరానికి గాను భారతదేశ అత్యుత్తమ కారు అవార్డులను కియా కారెన్స్ దక్కించుకుంది. కియా ఈవి6 కారు గ్రీన్ అవార్డును గెలుచుకుంది. ఒకే ఏడాదిలో ఈ రెండు అవార్డులు దక్కించుకున్న మోటారు కంపెనీగా కియా నిలిచిందని తెలియజేశారు. ఈ సందర్భంగా కేపి అంజినప్ప నాయుడు మాట్లాడుతూ కరువు ప్రాంతమైన పెనుగొండలో అంతర్జాతీయ కియా కార్ల పరిశ్రమ స్థాపించడం చంద్రబాబునాయుడు కృషి ఫలితమే అన్నారు. మండల యువనాయకులు దండే గంగశేఖర్ మాట్లాడుతూ కియా నుండి ప్రభుత్వానికి ప్రతి రోజు రూ. 40 కోట్ల రూపాయలు ఆదాయం వస్తోందంటే అందుకు చంద్రబాబు నాయుడు ముందుచూపే కారణమన్నారు. సియం జగన్‌మోహన్‌రెడ్డికి కంపెనీలు తీసుకురావడం తెలియదని, కంపెనీలు సాగనంపడమే తెలుసని దుయ్యబట్టారు. విజన్ అంటే ఏంటో చంద్రబాబునాయుడును చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షులు గంగిరెడ్డి, మండల బిసిసెల్ అధ్యక్షులు మద్దేపల్లి రవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మతుల్లా, సీనియర్ నాయకులు రామిరెడ్డి, గౌకనపల్లి మహేశ్వర్‌రెడ్డి, జౌకల హనుమంతురెడ్డి, తెలుగుయువత ఉపాధ్యక్షులు రాహుల్, ఎస్సి సెల్ అధ్యక్షులు గంగాధ్రి, వెంకటరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, గాంధీ, పవన్ కళ్యాణ్ తదితర టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరటితోట ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు

**యాడికి, జనవరి 22 ప్రభాతవార్త**

మండలంలోని చందన గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి తన పొలంలో సాగుచేసిన అరటిపంటను తన సోదరులు రవికుమార్‌రెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డిలు డోజర్‌తో ఆదివారం అరటిపంటను ధ్వంసం చేసినట్లు యాడికి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే వీటిపై ప్రాథమిక విచారణ అనంతరం తగు చర్యలు తీసుకుంటామని పోలీసువర్గాలు తెలిపాయి.

## అప్రమత్తంగా ఉండి.. ఆపదల నుంచి తప్పించుకోండి



భద్రతా వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎంవిఐ వరప్రసాద్, సిఐ తమ్మిశెట్టి మధు

**కదిరి, జనవరి 22 ప్రభాతవార్త**

జాతీయ రహదారుల్లో వాహనాలు నడిపేటప్పుడు వాహన యజమానులు, డ్రైవర్లు, వాహన చోదకులు అప్రమత్తంగా వాహనాలను నడిపి ఆపదల నుంచి తప్పించుకోవాలని కదిరి మోటారు వాహన తనిఖీ అధికారి వరప్రసాద్, పట్టణ సిఐ తమ్మిశెట్టి మధు పేర్కొన్నారు. జాతీయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎంవిఐ, సిఐల ఆధ్వర్యంలోస్థానిక బాలుర కళాశాల వరకు నానాదర్గా వరకు ద్విచ క్రవాహనాలు, ఆటోలు, కార్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డా.హుస్సేన్, డా.మధన్‌కుమార్, ఎస్ఐ ఇస్మాయిల్‌ఖాన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం

**- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు**



ఆర్థిక సాయం అందిస్తున్న దండు శ్రీనివాసులు

**శింగనమల, జనవరి 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని సలకం చెరువు గ్రామానికి చెందిన ముత్యాల లీలావతి, ముత్యాల పెద్ద కిష్టప్ప కుమార్తె అశ్విని వివాహానికి ఆదివారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుదుతూ.. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో సంతోషకరం. వారి వైవాహిక జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు శ్రీనివాసులుగౌడ్, బిసి సెల్ బెస్త నారాయణస్వామి, దైవయత్నం, మైనార్టీ సెల్ మహ్మద్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



నాగరాజు భౌతికకాయాన్ని పరిశీలిస్తున్న నిర్మలమ్మ

**బుక్కరాయసముద్రం, జనవరి 22 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రోటరీపురం గ్రామానికి చెందిన మేకల నాగరాజు(41)తండ్రి ఎర్రప్ప అనేయువకుడు శనివారం అర్ధరాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసు కుంది.స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు నాగరాజు కు 2ఎకరాలు వ్యవసాయం భూమి ఉంది అందులో పంటలు పెట్టుకొని జీవనం చేసుకుంటున్నాడు. వ్యవసా య పెట్టుబడు లకోసం 4లక్షల వరకు అప్పులు చేసినాడు. పెట్టిన పంటలు చేతికి రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపం చెంది ఇంటిలో ఎవరు లేనిసమయంలో ఇంటిలో ఇనుప పైపుకు ఉరివే సుకొన్నాడు.బంధువులు గమనించి హుటాహుటీన అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు పరిక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య సరస్వతి కుటుంబ సభ్యులు పెద్దదిక్కు కోల్పో వడందు :ఖ సాగరంలో ఉన్నారు.బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేయుచున్నారు.అనంతరం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అమ్మ నిర్మలమ్మ,ఆసుపత్రిలో ఉన్న మృత దేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యలను ఓదార్చారు.మీకు అన్నివిదాలుగా ఆదుకుంటా మని హామిఇచ్చారు.

## 24న ప్రత్యేక విద్యుత్ అదాలత్

**కదిరి టౌన్, జనవరి 22 ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న (మంగళవారం) పవర్ ఆఫీస్ వద్ద విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ మోజస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అదాలత్‌లో కదిరి డివిజన్ పరిధిలోని నల్లచెరువు, ముదిగుబ్బ, నల్లమాడ, గాండ్లపెంట, ఎన్‌పికుంట, తనకల్లు, ఓడిసి, అమడగూరు, తలుపుల, పుట్టపర్తి, గోరంట్ల, కొత్తచెరువు, బుక్కపట్నంతోపాటు కదిరి ప్రాంతాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ సదస్సులో పాల్గొనాలన్నారు. ఏవైనా విద్యుత్‌శాఖకు సంబంధించిన సమస్యలు ఉంటే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చునని ఏడిఈ షాజహాన్, ఏఈలు శ్రీనివాస్‌నాయక్‌లు తెలిపారు. కావున ఈ అదాలత్‌కు వినియోగదారులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# హరినామస్మరణతో మారుమోగిన అశ్వత్థం



ఉత్సవ విగ్రహాలను అలంకరించిన దృశ్యం



పెన్నానదిలో స్నానాలు చేస్తున్న భక్తులు



స్వామివారి దర్శనానికి వెళుతున్న భక్తులు

**మొదటిపేజీ తరువాయి...**జరగనున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి ఆదివారం వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్నానఘట్టాలతో పాటు పెన్నానదిలో మాఘ స్నానాలు ఆచరించి ఆలయం ఆవరణలో స్వామివారి నైవేద్యం వండి స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు చలువపందిళ్లు, ప్రత్యేక తాగునీటి వసతి ఏర్పాట్లు చేపట్టారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో వృద్ధులు, మహిళలు, పిల్లలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని కనులారా దర్శించుకున్నారు. ఆలయం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శివపార్వతుల ఉత్సవవి గ్రహాలు భక్తులకు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆర్టీసి అధికారులు తిరుణాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపారు. పలువురు స్వచ్ఛంధ సంస్థలవారు భక్తులకు తాగునీరు, అన్నదాన కార్యక్రమాలను విరివిగా చేపట్టారు. ఆలయం ఆవరణలో గాజుల అంగళ్లు, దేవతామూర్తుల ఫోటోల అంగళ్లు, మిఠాయి దుకాణాలు, చెరువు అంగళ్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తిరుణాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఖాజాహుసేన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పొత్తుల విషయాన్ని పవన్‌కళ్యాణ్ ప్రకటిస్తారు

**-రాష్టంలో కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ పార్టీగా మారిపోయింది - వైసీపీది నిరంకుశ పాలన - జనసేన పిఏసి సభ్యులు నాగబాబు**





మాట్లాడుతున్న జనసేన పిఏసి సభ్యులు నాగబాబు, కార్యక్రమానికి హాజరైన వీర మహిళలు

**అనంతపురం అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త**

జనసేన కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెడుతున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిరంకుశ ధోరణిని అవలంభిస్తోందని జనసేన పార్టీ పిఏసి సభ్యులు నాగబాబు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లోని అలెగా ్జంటర్ గ్రాండ్ హోటల్‌లో జనసేన వీర మహిళలు, జనసేన నాయకులు, జనసేన కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగబాబుతోపాటు జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, నగర అధ్యక్షులు పోకూరి బాబురావు, జనసేన పార్టీ నాయకులు లాయర్ జయరామిరెడ్డి, లాయర్ జయరామిరెడ్డి పద్మావతమ్మ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. రాష్ట్రంలో వలసలు ఆపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పొత్తుల విషయం గురించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఎస్ ఆర్‌సిపిగా అవతరించిందన్నారు. ప్రభుత్వం దుర్మార్గాలను అడ్డుకోవడానికి అందరూ ఏకం కావాలన్నారు. రోజా గురించి మాట్లాడడం అంటే మా స్థాయి తగ్గిపోతుంది అన్నారు. విలువ లేని వారి గురించి మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. అడ్డుకున్న వారాహిని ఆపితే నడిచైనా ప్రజల్లోకి వెళ్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం తాము బిజెపితో కలిసి ఉన్నామన్నారు. వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ప్రజలు ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదామని ప్రజలు అనుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల నుంచి వైసీపీ పార్టీ దౌర్జన్యాలు అరాచకాలు అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. మహిళల రక్షణకు దిశా యాప్‌ను ఏర్పాటు చేశామని చెప్పి పోలీస్‌స్టేషన్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పట్టపగలు అత్యాచారాలు జరుగుతున్నా వైసీపీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు నాగబాబు విజ్ఞప్తి చేశారు.

03ATP27_03ATP27.qxd 22-01-2023 PM 10:34 Page 1



## నాణ్యమైన విద్యను అందించాలి



పాఠశాలను సందర్శిస్తున్న డిప్యూటి డైరెక్టర్

**పరిగి, జనవరి 22 ప్రభాతవార్త**

పాఠశాలల్లో మౌళిక వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని సమగ్ర శిక్ష డిప్యూటి డైరెక్టర్ సుప్రకాష్ అన్నారు. పిఎంశ్రీయోజన పథకానికి ఎంపికైన కొడిగెనహళ్లి గురుకుల పాఠశాల, మోదా ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటి డైరెక్టర్ పాఠశాలల్లోని వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం 2020లో భాగంగా జాతీయస్థాయిలో 14500 పాఠశాలల ఎంపిక జరుగుతోందని ఆయన తెలిపారు. ఆయన వెంట సత్యసాయి జిల్లా డిఇఒ మీనాక్షి, ఎఎంఒ మహేందర్‌రెడ్డి, ఎంఇఒ లక్ష్మీదేవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మురళీధర్‌బాబు, వున్నారు.

## యోగివేమన విగ్రహావిష్కరణ



వేమన విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

**హిందూపురం టౌన్, జనవరి 22 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపల్‌పరిధిలోని బసవనపల్లి వద్ద రెడ్డి జెఎసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగివేమన విగ్రహాన్ని ఆదివారం రెడ్డి సంఘం నాయకులు ఆవిష్కరించారు. యోగివేమన జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహం నుండి యోగివేమన వి గ్రహం వరకు రెడ్డి కులస్తులు మోటర్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేమన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రెడ్డి సంఘం నాయకులు కలిసికట్టుగా పేద విద్యార్థులకు చేయూతతో పాటు హాస్టల్ వసతి, కళ్యాణమండపం నిర్మాణానికి శ్రీకారం చుడదామని వారు పేర్కొన్నారు. వేమన విగ్రహానికి కృషి చేసిన రెడ్డి జెఎసి నాయకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, బలరామిరెడ్డి, మారుతిరెడ్డి, చౌలూరు మధుమతి, రెడ్డి జెఎసి జిల్లా అధ్యక్షులు వెంకటేష్‌రెడ్డి, రెడ్డి జెఎసి చిలమత్తూరు అధ్యక్షులు రమేష్‌రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు, కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉన్నం



మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఉన్నం హనుమంతరాయచౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 22 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ కేంద్రంలో ముదిగల్లు కు చెందిన టిడిపి నాయకుడు ఊటంకి రామాంజినేయులు అల్లుడు బోయ మారన్న స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తాను పార్టీ ఎల్లవేళల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాలేటి ఈశ్వరప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మాజీ కురుబ, కార్పొరేషన్ డైరెక్టర్ డికె రామాంజినేయులు, మాజీ కౌన్సిలర్, ధనుంజయ, ఆంజనేయులు, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పనులకు మట్టితోలారు.. మరిచారు

**- తరచూ ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురి**



ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న మట్టికుప్పలు

**బొమ్మనహాళ్, జనవరి 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని శ్రీరంగాపురం క్యాంపు నుంచి హెచ్ఎల్‌సి డిస్ట్రిబ్యూటర్ కాలువ మీదుగా గౌనూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి నూతన రోడ్డు మరమ్మత్తు చేయాలని అందుకోసం గుత్తేదారులు హెచ్ఎల్‌సి ప్రధాన కాలవ నుంచి మట్టిని తోలుకుని రహదారికి ఇరువైపులా కుప్పలుగా వదిలారు. కుప్పలు చదును చేయకపోవడంతో రహదారికి ఇరువైపులా ఉన్నందున రహదారి ఇరుకుగా మారింది. ఎదురెదురుగా వచ్చే వాహనాలు తరచూ ప్రమాదానికి గురై పలువురు తీవ్ర గాయాలకు గురవుతున్నారు. గుత్తేదారుల నిర్లక్ష్యం వలన నెలల తరబడి మట్టికుప్పలు చదును చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, శ్రీరంగాపురం గ్రామస్తులు తెలిపారు. రహదారి పనులు మొదలు పెట్టిన తర్వాత ప్రభుత్వ నిబంధనల మేరకు సకాలంలో పనులు పూర్తి చేయాలన్నా ప్రభుత్వ ఆదేశాలను గుత్తేదారులు అమలు చేయడం లేదని పొలాలకు వెళ్లే రైతులు ఆరోపించారు. ఎద్దుల బండ్లతో ట్రాక్టర్లతో పశుగ్రాసం తోలాలన్నా మట్టికుప్పలు అడ్డుగా ఉన్నందున ఒకవైపు కాలువ, మరోవైపు పంట పొలాలు ఉన్నందున రాత్రి వేళల్లో ఎటువెళ్లాలో తెలియక మట్టికుప్పలు కనపడక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని పనులు వేగవంతం చేసి ప్రయాణికులకు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## లేపాక్షి ఆలయ మాజీ ప్రధాన అర్చకులు రమాకాంత్‌శర్మ మృతి

**లేపాక్షి, జనవరి 22 ప్రభాతవార్త**



రమాకాంత్‌శర్మ (ఫైల్‌ఫోటో)

మండల కేంద్రమైన లేపాక్షి ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు బ్రహ్మశ్రీ రమాకాంత్‌శర్మ శనివారం ఉదయం శివైక్యం చెందారు. రమాకాంత్‌శర్మ తిరుపతి వేద విద్యాలయంలో యజుర్వేదం అభ్యసించారు. అనంతరం లేపాక్షి వీరభద్రాల యంలో తన తండ్రి సుబ్రమణ్య శర్మ స్థానంలో ప్రధానఅర్చకునిగా నియమింప బడ్డారు. ఈ సమయం లో యజుర్వేద ప్రయోగాలను పలువురికి అభ్యసింపచేశారు. వందలాది మంది శిష్యులను తయారు చేసిన ఘనత రమాకాంత్‌శర్మకే దక్కింది. సుబ్రమణ్యశర్మ ప్రధాన అర్చకునిగా వున్న సమయంలో లేపాక్షిలో శివరాత్రి ఉత్సవాలు నామమాత్రంగా నిర్వహించేవారు. రాతి చక్రాల రథాన్ని నాడు శివరాత్రి ఉత్సవాల్లో ఉపయోగించేవారు. రమాకాంత్‌శర్మ ఆలయ ప్రధాన అర్చకునిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత వీరభద్రాలయంలో శివరాత్రి ఉత్సవాల వైభవం చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాప్తి చెందింది. ఒక్కడే శివరాత్రి ఉత్సవాలను తన భుజాలపై వేసుకుని 2007 వరకు నిర్వహించారు. 2007లో అనుకోని పరిస్థితుల్లో ఆలయ అర్చక పదవికి స్వచ్ఛంధ పదవీవిరమణ గావించారు. అనంతరం రమాకాంత్‌శర్మ కుమారుడు ఆలయ అర్చకునిగా పదవీబాధ్యతలు స్వీకరించారు. రమాకాంత్‌శర్మ రష్యా దేశంలో కూడా వివిధ యాగాలను చేసిన ఘనత ఆయనకే దక్కింది. అనంతరం దాదాపు పది మంది కమిటీగా ఏర్పడి ఏడాది కాలం కష్టపడి శివరాత్రి ఉత్సవాలను నేటికి కొనసాగిస్తున్నారు. ఇటీవల రమాకాంత్‌శర్మ అనారోగ్యానికి గురయ్యారు. గత మూడు రోజులుగా ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో శనివారం ఉదయం శివైక్యం చెందారు. రమాకాంత్‌శర్మ మరణవార్త విన్న వెంటనే పలువురు ఆయన మృతికి సంతాపం తెలిపారు. రమాకాంత్‌శర్మ మృతి అర్చక లోకానికి తీరనిలోటని పేర్కొన్నారు. రమాకాంత్‌శర్మ పార్థివదేహాన్ని పలువురు సందర్శించారు.

## మేదరలను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

**-కేంద్రమంత్రి దేవాస్‌చౌహాన్‌ను కలిసి వినతిపత్రం అందచేసిన మేదర సంఘం నాయకులు**



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**గోరంట్ల, జనవరి 22 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా మేదర సంఘం జిల్లా నాయకుల ఆధ్వర్యంలో పుట్టపర్తిలో కేంద్ర మంత్రి దేవాస్‌చౌహాన్‌ను కలిసి మేదరలను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ఆదివారం వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల పట్టణానికి చెందిన మేదర కులస్తులు మేదర శ్రీనివాసులు, మేదర నాగభూషణ్, ఉదయ్‌కుమార్, మల్లికార్జున, నాగేంద్ర, మధుబాబు, నాగరాజు, గిరిధర్, శ్రీనివాసులు, గుర్రప్ప, సాయికిరణ్, మేదర శ్రీనివాసులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురికి తీవ్ర గాయాలు

**-మెరుగైన చికిత్సకై 108 వాహనాల్లో జిల్లా కేంద్రానికి తరలింపు**



రాకెట్లవద్ద జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నరేష్



పట్టణ శివార్లలో జరిగిన ప్రమాదంలో గాయపడిన ఓబులేసు

**ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంవద్ద, పట్టణ శివార్లలో ఆదివారం రాత్రి జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో కళ్యాణదుర్గం మండలం పాత చెరువు గ్రామానికి చెందిన నరేష్, ఉండబండ గ్రామానికి చెందిన ఓబులేసు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...కళ్యాణదుర్గం మండలం పాత చెరువుకు చెందిన నరేష్ తన ద్విచక్రవాహనంలో గుంతకల్లు నుండి స్వగ్రామానికి వెళుతుండగా రాకెట్ల గాలిమరల సబ్ స్టేషన్‌వద్ద ఎదురుగా వచ్చిన ఎడ్ల బండిని తప్పించబోయి వాహనం అదుపుతప్పడంతో కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి. దీంతో విడపనకల్లుకు చెందిన 108 వాహనం ఘటనా స్థలానికి చేరుకొని అతన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్రానికి తరలించారు. పట్టణ శివారు పాత తోళ్ళ ఫ్యాక్టరీ సమీపంలోని అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలోగల వంతెనపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రాకెట్ల నుండి స్వగ్రామం ఉండబండకు ద్విచక్రవాహనంలో వెళుతున్న ఓబులేసు అదుపుతప్పి కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతన్ని ఉరవకొండ 108 వాహనంలో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్రానికి తరలించారు. పోలీసులు రెండు ఘటనపై ఆరా తీస్తున్నారు.

## వికలాంగత్వం శరీరానికే కానీ మనస్సుకు కాదు - ఆర్‌డిఓ భాగ్యరేఖ

**పుట్టపర్తిటౌన్, జనవరి 22, ప్రభాతవార్త**

వికలాంగత్వం శరీరానికే కానీ, మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలని పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ పిలుపునిచ్చారు. ఆదివారం సాయి అరామంలో శ్రీసత్యసాయి జిల్లా దివ్యాంగుల సదస్సు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు అధ్యక్షతన జరుగగా, అందులో 2016 దివ్యాంగుల చట్టంపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌డిఓ భాగ్యరేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మీరు వికలాంగులు కాదని, దివ్యాంగులన్నారు. వికలత్వం ఉన్న చాలా మంది ఆత్మస్థైర్యంతో ఎన్నో విజయాలు సాధించారన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోందని, 2016 చట్టంపై అవగాహన పెంచుకొని అధికారాలు వినియోగించుకొనిసౌకర్యాలు పొందాలని సూచించారు. దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షఫీ, దివ్యాంగుల ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు గంగిరెడ్డి, తదితరులు మాట్లాడుతూ, దివ్యాంగులు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు. అందరూ ఐకమత్యంతో ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురికి వీల్ ఛైర్లు, ఆర్‌డిఓ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మరుగుజ్జుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిలేటి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 25 నుంచి 30 వరకు మహారాష్ట్రలో బంజారా 'కుంభమేళా'

**-పోస్టర్లు విడుదల చేసిన బంజారా సంఘం జాతీయ, స్థానిక నాయకులు-సేవాలాల్ జయంతోత్సవాలకు రూ.100 కోట్లు కేటాయించాలి డిమాండ్**



కుంభమేళా వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న బంజారా నాయకులు

**ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త :** ఈనెల 25వ తేదీ నుండి 30 వరకు మహారాష్ట్రలోని బలగావ్ జిల్లా జామ్‌నేర్ తాలుకా గోద్రితండాలో జరిగే అఖిల భారత బంజారా 'కుంభమేళా'కు పెద్దఎత్తున బంజారాలు తరలివచ్చి జయప్రదం చేయాలని బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్ పిలుపునిచ్చారు. వజ్రకరూరు మండలం రూపానాయక్ తండా గ్రామంలోని సామసంగ్ మహారాజ్ ఆలయ ఆవరణంలో ఆదివారం ఆయన స్థానిక బంజారా నాయకులు నంగరేర్‌నాయక్, సుబ్రమణ్యంనాయక్ తదితరులతో కలిసి కుంభమేళా వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్.కె.కేశవనాయక్ మాట్లాడుతూ భారత దేశంలో 14 కోట్ల మంది బంజారాలు ఉన్నారని బంజారాలు మాట్లాడే గోర్‌బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యుల్‌లో చేర్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు కేటాయించి జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2006 నుంచి సేవాలాల్ జయంతోత్సవాలు సేవాఘడ్ (గుత్తి)లో నిర్వహిస్తున్నా ముఖ్యమంత్రి రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**కుంభమేళాకు రూపానాయక్ తండా వాసులకు ప్రత్యేక ఆహ్వానం :** అఖిల భారతీయ గోర్ బంజారాల కుంభమేళా కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్రం తరుపున వజ్రకరూరు మండలం రూపానాయక్ తండా వాసులకు ప్రత్యేకంగా ఆహ్వానం వచ్చిందని తండా పెద్దలు దాసునాయక్, యం.నాణ్యనాయక్, కోర్రా దేశానాయక్, పాల్య వాల్యానాయక్, వడిత్యా నర్సంగ్‌నాయక్ తెలిపారు. బంజారాల సంస్కృతి ఢాల్ తల్వార్ విన్యాసం, నగార మ్రోగించడం లాంటి కార్యక్రమాలను అక్కడ ప్రదర్శించనున్నారని 25న ప్రత్యేక బస్సులో బయలుదేరి 26, 27 తేదీల్లో జరిగే కుంభ మేళాలో పాల్గొంటారని వారు వివరించారు.

## వీరసింహారెడ్డి విజయోత్సవ సంబరాలు

**-బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసిన బాలకృష్ణ అభిమానులు**



బాలాజీ థియేటర్‌లో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకొంటున్న నందమూరి బాలకృష్ణ అభిమానులు

**ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త :** నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి సినిమా విజయోత్సవ సంబరాలు ఉరవకొండ పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. వీరసింహారెడ్డి సినిమాను ప్రదర్శిస్తున్న బాలాజీ థియేటర్‌లో బాలకృష్ణ నిలువెత్తు కటవుట్‌కు పూలమాలలువేసి బాణాసంచా పేల్చిన అనంతరం ఆయన అభిమానులు భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టారు. వీరసింహారెడ్డి సినిమా అఖండ విజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమానులు బండి మధు, నిమ్మల ప్రసాద్, సాకే కృష్ణ, పెద్దకోట్ల వన్నూరుస్వామి, వడ్డే లాలుస్వామి, ఈడిగ వేణుగౌడ్, యం.రామాంజినేయులు, ఉప్పర నరసింహులు, మహేష్, నరసింహులు, నారాయణ, అనీల్, చంగల రాము, మణికంఠ, కె.నరసయ్య, క్రిష్ణ, వీరలింగా తదితరులు పాల్గొన్నారు.

## 24న కదిరిలో ప్రత్యేక విద్యుత్ అదాలత్

**పుట్టపర్తిటౌన్, జనవరి 22, ప్రభాతవార్త**

విద్యుత్ ప్రత్యేక అదాలత్‌ను ఈ నెల 24న కదిరిలోని పవర్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎపి దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ ఇఇ జెమోసెస్ తెలిపారు. ఆదివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ , ఆర్థిక సభ్యులు కె.రామ్మోహన్ రావు, సాంకేతిక సభ్యులు ఎస్ఎల్ అంజనీకుమార్, స్వతంత్ర సభ్యులు ఈశ్వరమ్మలతో పాటువిద్యుత్ అధికారులు పాల్గొంటారన్నారు. విద్యుత్ వినియోగదారల యొక్క సమస్యల పరిస్కారానికి సమస్యలు రాతమూలకంగా ఫిర్యాదు చేసుకోవచ్చున్నారు. కదిరి విద్యుత్ డివిజన్ పరిధిలో కదిరి, నల్లచెరువు, తనకల్లు, అమడగూరు, ఓడిసి, ఎన్‌పికుంట, ముదిగుబ్బ, నల్లమాడ, గాండ్లపెంట, తలుపుల, పుట్టపర్తి, గోరంట్ల, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలకు సంబంధించి సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు

## బొందలవాడలో ఉపాధి హామి గ్రామసభ

**నార్పల రూరల్, జనవరి 22 ప్రభాతవార్త**



ఉపాధి హామి గ్రాభ నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని బొందలవాడ గ్రామంలో ఆదివారం ఉపాధి హామి గ్రామసభకు టిడిపి జిల్లా నాయ కులు ఆలం నరసానాయుడు అధ్యక్షత వహించారు. గ్రామ సభ లో అధికారులు జరిగిన పది రోజు లు డ్రైలాండ్ హార్టికల్చర్ అవెన్యూ ప్లాం టేషన్ జరిగిన తీరును వివ రించారు. గ్రామంలో కూలి పనికి వెళ్లే వారందరూ ఉపాధి హామిని వ్యవ సాయంలోకి అనుసంధానం చేయాలనీ, గడిచిన నాలుగు సంవత్సరాల నుం డి డ్రైలాండ్ హార్టికల్చర్ పండ్లతోట రైతులకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో తక్షణమే చెల్లించాలని మరియు స్థాని కంగానే గ్రామంలోని కూలీలకు ఉపాధి కల్పించాలని గ్రామసభ తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఎపి ఓబన్న, వార్డు మెంబర్ చంద్రమౌళి, టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున, ఎస్ఆర్‌పి విజయభాస్కర్, డిఆర్‌పి అనిల్, పద్మావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాగబాబును కలిసిన కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్

**నార్పల రూరల్, జనవరి 22 ప్రభాతవార్త**



నాగబాబుతో కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్

అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యు డు కొనిదల నాగబాబును ఆదివారం కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్ కలిశారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ క్షేత్రస్థాయి పరిస్థితుల గురించి మా ట్లాడారు. జనసేన పార్టీ గ్రామాల్లో బలో పేతం కావడానికి కార్యాచరణ రూపుది ద్దుకుని పని చేస్తామన్నారు. జగనన్న కాలనీల్లో పేదల సొంతింటి కల కలగానే వుందని తెలియచేశారు.

## నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో**

ఈనెల 27వ తేది నుంచి ప్రారంభమవుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు, రాప్తాడు నియోజకవర్గం తెలుగు మహిళల ఆధ్వర్యంలో, ఆత్మకూరు మండలం, వై.కొత్తపల్లి గ్రామ సమీపంలోని మలోబులేసు (లక్ష్మినరసిం హస్వా మి) దేవాలయం నందు నారా లోకేష్ యువగళం పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని స్వామి వారికి అర్చన చేయించి మహిళలు 101 టెంకాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కమిటీ సభ్యురాలు లక్ష్మిదేవి, సత్యసాయి జిల్లా తెలుగు మహిళ కమిటీ ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ, అధికార ప్రతినిధి పెద్ద లక్ష్మిదేవి, రాప్తాడు తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి సుకన్య, ఆత్మకూరు తెలుగు మహిళ పద్మావతి, రాములమ్మ, అనిత రమాం జినమ్మ, ధనలక్ష్మి, చెన్నమ్మ, ఆదిలక్ష్మి, ఉష, రత్న, అక్కమ్మ, శ్వేత పాల్గొన్నారు.

## సత్యసాయిది వజ్ర సంకల్పం

**- ప్రొఫెసర్ అనిల్‌కుమార్ - శివాలయం వెబ్‌సైట్ ప్రారంభం**



ఎనుములపల్లిలో కాశీ విశ్వేశ్వరాలయంలో సంత్సంగ్ నిర్వహిస్తున్న ప్రొఫెసర్ అనిల్‌కుమార్

**పుట్టపర్తి, జనవరి 22, ప్రభాతవార్త :**

అవతార పురుషుడు భగవాన్ సత్యసాయి బాబాది వజ్ర సంకల్పమని.. ఆంగ్ల అనువాద ప్రసంగీకులు ప్రొఫెసర్ అనిల్‌కుమార్ అభివర్ణించారు. ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి కాశీ విశ్వేశ్వరాలయంలో సత్సంగ్ నిర్వహించారు. ముందు ఆలయ వెబ్‌సైట్‌ను రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రొఫెసర్ అనిల్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి బాబాతో స్వఅనుభావాలతో కూడిన సుదీర్ఘ ప్రసంగం చేశారు. లోకకల్యాణార్థం అవతరించిన యుగపురుషుడు బాబా అన్నారు. భారత్-పాక్ యుద్ధ వాతావరణ సమయంలో ఒక నాడు ముంబైలో బాబా తాను నిర్దేశించిన సమయానికి జరగాల్సిన కార్యక్రమాన్ని ఎవరు చెప్పినా వాయిదా వేయకపోవడం అందరిలో ఆందోళన రేకెత్తించిందన్నారు. నేను చూసుకుంటాను కార్యక్రమం నిర్వహించండని బాబా ఆదేశించడం జరిగిందన్నారు. యధావిధిగా ఆ కార్యక్రమం జరగనే జరిగిందన్నారు. మరుసటి రోజు జరగాల్సిన భారత్-పాక్ యుద్ధం ఆగిపోవడం బాబా వజ్ర సంకల్పానికి నిదర్శనమన్నారు. బాబా విభూతి ప్రసాదం భక్తులకు ఎందు ఇచ్చేవారో వివరించారు. ఈ ప్రపంచంలో ఏ వస్తువు అగ్నికి ఆహుతి చేసిన బూడిదే మిగులుతుందని, తుదకు బేడిద ఆహుతినిచ్చిన తిరిగి బూడిదే వస్తుందన్నారు. దాని పరమార్థం తెలియజేసి శివుని మహా ప్రసాదం సైతం బూడిదేనని బాబా తెలిపారన్నారు. ఈ ప్రపంచంలో ఏదీ శాశ్వితం కాదన్న నిఘూఢ అర్థాలను తెలియజేసే ఎన్నోఉదహరణలను బాబాతో తన అనుభావాలను భక్తులకు ప్రసంగం ద్వారా ఉదహరించారు. మహామంగళహారతితో కార్యక్రమాన్ని ముగించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు.

**అద్భుతం ఎనుములపల్లి కాశీవిశ్వేశ్వరాలయం**

పవిత్ర పుణ్యక్షేత్రంపుట్టపర్తి సమీపాన వెలసిన ఎనుములపల్లి కాశీవిశ్వేశ్వరాలయం అద్భుతంగా రూపుదిద్దుకుంటున్నదని ప్రొఫెసర్ అనిల్‌కుమార్ కొనియాడారు. సాక్షాత్తు శివుడు యోగముద్రంలో ఆలయంపై దర్శనం ఇవ్వడం అద్భుతంగా ఉందన్నారు. ఎందరో భక్తులు, దాతల సహకారంతో ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చిఅతిపెద్ద శివాలయం నిర్మిస్తుండడం ముదావహం అన్నారు. ఆలయ ధర్మకర్తలు శ్రీరాములు, సభ్యులు భక్తులు, దాతలను ప్రొఫెసర్ అనిల్‌కుమార్ అభినందించారు.

## నారాలోకేష్ జన్మదినం సందర్భంగా దివ్యాంగులకు వస్త్రాలు పంపిణీ




సమావేశంలో మాట్లాడుతున్న సామకోటి ఆదినారాయణ

**పుట్టపర్తిరూరల్, జనవరి 22, ప్రభాతవార్త**

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ 39వ జన్మదినం సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ దివ్యాంగులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక సాయి అరామం నందు దివ్యాంగుల హక్కుల పోరాటసమితి, దివ్యాంగుల సేవా సమితి, ఉమ్మడి జిల్లాల ఆధ్వర్యంలో నిర్వహించి 2016 దివ్యాంగుల హక్కుల చట్టం సదస్సులో దాదాపు 130 మంది దివ్యాంగులకు వీటిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న వ్యక్తిగా ఇతోదికంగా తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. గతంలో సాయినగర్ కాలనీ వరదనీటి ముంపునకు గురైనప్పుడు సేవలు అందించానని,, దసర పర్వ దినాన్నిన్న పురస్కరించుకొని మున్సిపల్ కార్మికులకు, నియోజకవర్గ పరిధిలోని రెండు మండలాలకు సంధించి పంచాయతీ కార్మికులకు తదితరులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తన సేవలను గుర్తించి ఇటీవల పెనుకొండ బాబయ్య దర్గా ఆవరణంలో మత పెద్దలు నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డుతో తనను సత్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం భగవాన్ సత్యసాయి బాబా దివ్యాశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలను ముమ్మందు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు టి.ఎం.డి.రఫీ, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎం.కె.రామాంజినేయులు, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, రాష్ట్ర దివ్యాంగుల ఉద్యోగ అధ్యక్షులు టి.రాజశేఖర్ రెడ్డి, దివ్యాంగుల ఉద్యోగుల సంఘం నాయకులు నరసింహులు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బి.శ్రీనివాసులు, జిల్లా నాయకులు భూదేవి, ధనుంజయ, వెంకటరాముడు, ఆంజనేయులు, నెంబర్ ప్రసాద్, బేకరీ నాయుడు, లింగప్ప, రాయదుర్గం గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



నాగరాజు భౌతికకాయాన్ని పరిశీలిస్తున్న నిర్మలమ్మ

**బుక్కరాయసముద్రం, జనవరి 22 ప్రభాతవార్త**

మండల పరిదిలోని రోటరీపురం గ్రామానికిచెందిన మేకల నాగరాజు (41)తండ్రి ఎర్రప్ప అనేయువకుడు శనివారం అర్ధరాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసు కుంది.స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఇలాఉన్నాయి. మృతుడు నాగరాజుకు 2ఎకరాలు వ్యవసాయ భూమిఉంది అందులో పంటలుపెట్టుకొని జీవనం చేసుకుంటున్నాడు. వ్యవసాయపెట్టుబడులకోసం 4లక్షల వరకు అప్పులు చేసినాడు. పెట్టిన పంటలు చేతికి రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపం చెంది ఇంటిలో ఎవరు లేనిసమయంలో ఇంటిలో ఇనుప పైపుకు ఉరివే సుకొన్నాడు.బందువులు గమనించి హుటాహుటీన అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య సరస్వతి కుటుంబ సభ్యులు పెద్దదిక్కు కోల్పోవడం దు ;ఖ సాగరంలో ఉన్నారు.బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేయుచున్నారు. అనంతరం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అమ్మ నిర్మలమ్మ,ఆసుపత్రిలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యలను ఓదార్చారు.మీకు అన్నివిదాలుగా ఆదుకుంటా మని హామిఇచ్చారు.

**రిజిష్టరు భూమి పత్రాలు పోయినవి**

బొమ్మనహాళ్ మండలం గోవిందవాడ గ్రామవాసి అయిన శ్రీ పాటిల్ సుధీర్‌గౌడ, S/o పాటిల్ బాలనగౌడ మరియు శ్రీమతి పాటిల్ సుశీలమ్మ, W/o పాటిల్ బాలనగౌడలకు చెందిన సర్వే నెంబర్లు 317/1 మరియు 187/A2A లో గల 12.42 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన డాక్యుమెంట్ నంబర్లు 2539/2016 మరియు 2538/2016 కనేకల్ సబ్ రిజిస్ట్రారు కార్యాలయం నుండి 21/10/2016న జారీ చేయబడిన ఒరిజినల్ రిజిస్టర్ పత్రాలు 12/01/2023వ తేదీన గోవిందగాడ గ్రామం నుండి ఉదయం 11.00 గంటల సమయంలో కనేకల్ తహశీల్దార్ కార్యాలయానికి బస్సులో వెళుతుండగా పోగొట్టుకుని పోయాయి. పత్రాలు ఎవరికైన దొరికినచో మాకు తెచ్చి ఇవ్వగలరని మనవి. మా మొబైల్ నంబరు : 7406209160

**బహిరంగ ప్రకటన**

తేది : 22-01-2023

శ్రీ సత్యసాయి జిల్లా, అమరాపురం మండలం, హేమావతి గ్రామం శ్రీ సిద్దేశ్వరస్వామి దేవాలయం నందు తేది 18-02-2023 నుండి 25-2-2023 వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ క్రింది తెలిపిన పనులకు కొటేషన్లు కోరడమైనది.

పనుల వివరములు : 1.అచ్చుపనులు, 2. కరెంటు డెకరేషన్, 3. కిరాణా సరుకులు, 4. సప్లయర్స్ సామానులు, 5.క్యూలైన్ల ఏర్పాటు, 6.నీటి సరఫరా, 7.విడిపూలు, హారాలు సరఫరా చేయుట, 6. అగ్నిగుండం క్లీనింగ్, 9. శ్రీవారికి వస్త్ర ములు. పై పనులకు ఆసక్తిగల వారు 5 రోజుల లోపు కొటేషన్లు దేవస్థానము కార్యాలయం నందు సమర్పించగలరు. ఇట్లు

కె.నాగేంద్రప్రసాదరావు, కార్యనిర్వహణ అధికారి, శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానము, హేమావతి గ్రామం,శ్రీ సత్యసాయి జిల్లా.

# వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుంతంతాల్రు పన్నినా లోకేష్ పాదయాత్ర అడ్డుకోలేరు

## - టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్

అనంతపురం అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త

.తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికే సాధ్యం కాని షరతులు, నిబంధనలు విధిస్తున్నారని వైసీపీ ప్రభుత్వంపై తెలుగు దేశం పార్టీ క్రిస్టియన్ సెల్‌రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. లోకేష్ పాదయాత్రకు ఇంకా అనుమతులు రాని నేపథ్యంలో ఆదివారం స్వామిదాస్ మీడియాకు పంపిన ప్రకటనలో లోకేష్ పాదయాత్ర కోసం డిజిపి కోరిన వివరాలు హాస్యాస్పదంగా ఉఆన్నయని పేర్కొన్నారు. గతంలో పాదయాత్రలు చేసిన వారికెవరికైనా ఏ ప్రభుత్వాలైనా ఇన్ని నిబంధనలు, షరతులు విధం చాయా అని ఘాటుగా ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేక, తెలుగుదేశంపార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక అక్కసుతో లోకేష్ పాదయాత్రను ప్రారంభించకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. నాటి తెలుగు దేశం ప్రభుత్వం జగన్ పాదయా త్రకు ఎటువంటి అడ్డంకులు సృష్టించకుండా భద్రత కల్పించిన విషయం జగన్‌మోహన్‌రెడ్డి గుర్తెరగాలని సూచించారు. తల్లి విజయమ్మ మీడియాతో పాదయాత్రలపై చేసిన వ్యాఖ్యలు చూసైనా జగన్ మోహన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలన్నారు. కోర్టులు ఎన్ని మొట్టికాయలు వేసినా పోలీ సులు తమ తీరు మార్చుకోకుండా వైసీపీకి అను కూలంగా వ్యవ హరిస్తూ ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పోలీసుల అనుమతి లభించినా లభించకపోయినా తమ నేత లోకేష్ పాద యాత్ర జరనుగుతుందని ఈటె స్వామిదాసు ఘంటాపదంగా ప్రకటించారు.



ఈటె స్వామిదాస్

# స్కాలర్‌షిప్‌లు రద్దు చేయడం అన్యాయం

అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రద్దుకు వ్యతిరేకంగా జన విజ్ఞాన వేదిక ఆఫీస్‌లో ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరగడం జరిగింది. ఈ సమావేశానికి మైనార్టీ ప్రజా సంఘాలు, మైనార్టీ పెద్దలు, మేధావులు సూచన సలహాల మేరకు వలి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ రద్దు చేయడం చాలా దుర్మార్గం అదే ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు గతంలో ఇచ్చేవారు ఎప్పుడో 9, 10వ తరగతి విద్యార్థులకు మాత్రమే ఇస్తానడం సిగ్గు చేటు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం గతంలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు వేయి రూపాయలు ఇచ్చే వారు ఆరు నుంచి పది వరకు 5,500 ఇచ్చేవారు ఇప్పుడు కూడా గతంలో మాదిరిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాదు కేంద్రంలో ఉన్న బిజెపి మైనార్టీలపైన దాడులే కాకుండా మైనార్టీలను ఏం తినాలో ఏం తిన కూడదు ఏం కట్టాలో ఏం కట్టకూడదో అన్ని బిజెపి నిర్ణయాలు తీసుకుంటోందన్నది. ఇప్పటికైనా ప ద్ధతి మార్చుకోకపోతే రేపు రా నున్న రోజుల్లో భూగర్భంలో కలిసే కాలం దగ్గర ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ప్రజా సంఘాల నా యకులు మాట్లాడుతూ.. రేపటి రోజున కలెక్టర్ కార్యాల యంలో ప్రజెంటేషన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో ఆవాజ్ అధ్యక్ష కార్య దర్శిలు మసూద్‌వలి, ఇర్ఫాన్ నిజాం ఇస్మాయిల్ శర్మాస్ హుస్సేన్ లాయర్ అబ్దుల్ రసూల్ ఇన్సాబ్, జిల్లా కార్యదర్శి భాషా, ముస్లిం ఐక్య వేదిక నాయ కులు జాకీర్, నిజాం బాషా తాజ్ డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, వెంకటేష్, రాజా, రజక సంఘం నాయకులు నాగభూషణ, బోనం కార్మిక సంఘం నాయకులు ప్రకాష్ మొదలగు వారు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆవాజ్ జిల్లా కార్యదర్శి

# కాపు రాక్స్ వ్యవస్థాపకులు పెద్దిరెడ్డి శివ భాస్కర్ ఆత్మీయ సమావేశం

## - హాజరైన అర్బన్ బ్యాంకు చైర్మన్, మాజీ కాపు కార్పోరేషన్‌డైరెక్టర్ మార్కెట్‌శ్రీధర్

అనంతపురం అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో చలమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన కాపు రాక్స్ బలిజల ఆత్మీయ కలయిక సభను అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జేఎల్ మురళీధర్, మాజీ కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రామల్ మురళీ, ఎన్‌బికె ఫ్యాన్స్ నగర అధ్యక్షులు శ్రీధర్‌రాయల్, సునీల్‌రాయల్, అనిల్‌నాయుడు, కాపు సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా కాపులు హాజరయ్యారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో అర్బన్ బ్యాంకు చైర్మన్ రాష్ట్ర టిడిపి కార్యదర్శి జెఎల్. మురళీధర్ మాట్లాడుతూ.. ఈ ఆత్మీయ సమావేశానికి హాజరవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉండే కాపు కుల బంధువులందరూ కలసికట్టుగా ఒకే తాటిపై ఉండాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో కాపులకు, సామాజికంగా, ఆర్థికంగా రాజకీ యంగా తగిన గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశానికి హాజరైన అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.



మాట్లాడుతున్న దృశ్యం



ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

# క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి

## - అండగా నిలుస్తాం.. పత్తి చంద్రశేఖర్‌కు నాగబాబు సూచన

అనంతపురం అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయండని, మీకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు నాగబాబు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్‌కు పిలుపునిచ్చారు. ఆదివారం అనంత జిల్లా పర్యటనలో ఉన్న నాగ బాబును పత్తి చంద్రశేఖర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల గురించి పత్తి చంద్రశేఖర్ నాగబాబు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల్లో వ్యక్తం అవుతున్న ప్రజా వ్యతిరేకతను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంతోపాటు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సిద్ధాం తాలను వివరించాలన్నారు. ప్రజలు జనసేనవైపు చూస్తున్నారని, ఈ సానుకూలతను బలోపేతానికి అనుకూలంగా మార్చుకోవాలని నాగబాబు సూచించారు. పుట్టపర్తిలోనే అన్ని మండలాల్లో జనసేన పార్టీ జెండా రెపరె పలాడించే విధం గా శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని ఈ సం దర్భంగా పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు.



నాగబాబుతో పత్తి చంద్రశేఖర్

# నారాలో కేష్ పాదయాత్ర విజయవంతం కావాలి

## - 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు

అనంతపురం అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త

తెలుగుదేం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, 101 కొబ్బరి కాయలు కొట్టడం జరిగింది. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత పిలుపు మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశానుసారం ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 27 నుంచి 400 రోజులు 4వేల కిలో మీటర్ల ప్రారంభం కానుంది. కనుక లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా జర గాలని ఆ దేవుడిని ప్రార్థించి ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వ రాక్షస పాలనకు చర మగీతం పాడాలని ఆ దేవున్ని తెలుగు మహిళలు ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో హసీనా జానకీ కంఠాదేవి, కృష్ణ వేణి, గౌసియా, మహేశ్వరి, వెంకటలక్ష్మి, వరాలు, శంకరమ్మ, కవిత, శోభా, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహింపజేస్తున్న తెలుగు మహిళలు



టెంకాయలు కొడుతున్న తెలుగు మహిళలు

# బిసి,యాదవ యువజన సంఘం అధ్యక్షులు జిట్టా రామ్మోహన్‌యాదవ్‌కు అభినందనల వెల్లువ

అనంతపురం రూరల్, జనవరి22ప్రభాతవార్త:

అనంత ఉమ్మడి జిల్లా యాదవ యువజన సంఘం,అనంత జిల్లా బిసి సంఘం అధ్యక్షులు జిట్టా రామ్మోహన్‌యాదవ్ ఉమ్మడి జిల్లా లోని యాదవులను ఏకతాటిపైకి తీసుకరావడం కోసం విశేష కృషి చేయడంతో పాటు యాదవులకు ఎటువంటి ఇబ్బందులు,సమస్యలు వచ్చిన వాటిపై పోరాటాలు చేస్తు యాదవుల పక్షణ నిలుస్తున్న జిట్టా రామ్మోహన్ యాదవ్‌ను ఉమ్మడి జిల్లాలోని యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మి నరసింహప్ప,వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ,ట్రస్టు సభ్యులు నాగ భూషణం యాదవ్,నాయకులు శ్రీనివాసులు యాదవ్, నరసిం హులు యాదవ్ బిసి సంఘం నాయకులు నక్క రామారావు భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని యాదవులకు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు వచ్చిన వాటి పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు యాదవులందరిని ఏకతా టీపైకి తీసుకవస్తు వారిలో చైతన్యం కల్పిస్తున్న జిట్టా రామ్మోహన్ యాదవ్ కృషికి మేము యాదవ సంఘం తరు పున ఆయనను ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు.రామ్మోహన్ యా దవ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని యాదవులకు ఎటువంటి సమస్యలు వచ్చిన వాటిపైన పోరాటాలు చేస్తు అన్యాయం జరిగిన యాదవులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయడంతో పాటు యాదవులందరిని ఏకతాటిపైకి తీసుకరావడంతో పాటు వారిలో చైతన్యం తీసుకరావడం నా లక్ష్యమన్నారు.



జిట్టా రామ్మోహన్‌యాదవ్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం నేతలు

# యువగళం పాదయాత్ర విజయవంతం చేద్దాం..!

## శ్రీ లక్ష్మి నరసింహస్వామికి 101 కొబ్బరికాయలు కొట్టిన మహిళలు

ఆత్మకూరు, జనవరి 22 ప్రభాతవార్త

నారా లోకేష్ యువగళం పేరుట తలపెట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని ఆత్మకూరు మండల తెదేపా నాయకులు,తెలుగుదేశం పార్టీ మహి ళ నాయకురాలు పంపనూరులో వెలసిన శ్రీ లక్ష్మి నరసిం హస్వామికి ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళ కమిటీ సభ్యురాలు లక్ష్మిదేవి,మండల కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ తెదేపా నాయకురాలు మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం తెలుగు మహిళల నారా లోకేష్ ఈ నెల 27 నుంచి తలపె ట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని శ్రీ లక్ష్మినర సింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిం చి,స్వామి వారికి 101 కొబ్బరి కాయలును మహిళలు కొట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగు మహిళ కమిటీ ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ, అధికార ప్రతినిధి పెద్ద లక్ష్మ మ్మ,ఆత్మకూరు తెలుగుదేశ ం పార్టీమహిళ నాయకురాల్లుచెన్నమ్మ, పద్మావతి, చిట్టెమ్మ,రాము లమ్మ, అనిత, రామాంజినమ్మ, ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, ఉష, రత్న,అక్కమ్మ, శ్వేత, సుకన్య, మండల తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మినరసింహస్వామికి 101 టెంకాయలు కొట్టిన తెదేపా మహిళలు

# భట్రాజు పొగడ్తలు పదముపై ప్రభుత్వ నిషేధము

అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త

ఈ నెల సంక్రాంతి సంబరాలు నేపథ్యములో పాలకొల్లు పట్టణం, పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ పాల్గొన్నా న్నరు. ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సందర్భ మున భట్రాజు కులస్తులను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిం ది. భట్రాజు పొగడ్తలు అనుపదమును నిషేదిస్తు ప్రభుత్వం వారు జిఓం ఎంఎస్ నెం.60 బ్యాక్ వర్డ్ క్లాస్ వెల్ఫేర్ (ఎఫ్) డిపార్ట్‌మెంట్ 20/12/2022 జారీ చేయడమైంది. కనుక భట్రాజు కులస్తులను కించపరిచి మాట్లాడి నందుకు 19/01/2023 తేది అనంతపురం జిల్లా భట్రాజు సంక్షేమ సంఘం వారు జిల్లా ఎ స్పిని కలిసి, పై విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భట్రాజు సంక్షేమ సంఘం అధ్యక్షులు అక్కిరాజు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు అక్కి రాజు మారు తిప్రసాద్‌రాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి అక్కి రాజు గోవిందరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంక టకుమార్, సీమాంధ్ర పరిరక్షణ సమితి అధ్యక్షులు అక్కిరాజు సుధాకర్ రాజు, భట్రాజు పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నకరం సాయి వరప్రసాద్‌రాజు, ఉపేంద్రం శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.




ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

# వైసీపీ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యం

## అసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా మారిన టిడ్కో గృహాలు - టిడ్కో గృహాల్లో ఎక్కడ చూసిన దర్శనమిస్తున్న మద్యం బాటిళ్ళు - టిడ్కో గృహాలను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ టిడబ్యూ కమిటీ

పామిడి, జనవరి 22 ప్రభాతవార్త

వైసీపీ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యంగా మారిందని తాడిపత్రి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టిడబ్యూ కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, కృష్ణగోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, ధన్‌రాజ్, హరికృష్ణ, సోము ధ్వజమెత్తారు. పట్టణ శివారు ప్రాంత ంలోని టిడ్కో గృహాలను ఆదివారం టిడిపి టిడబ్యూ కమిటీ సభ్యులు పరిశీలించి రాష్ట్ర తిరోగమనం, అరాచక పాలన, ఒక్క చాన్స్ అన్న ప్ల కార్డులను ప్రదర్శించి నిరసన తెలియజేస్తూ టిడ్కో గృహాలను అసాంఘీక కార్యకళాపాలకు నిలయంగా మార్చిన ఘనత 420 ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఈ చేతకాని సిఎంకు చరమ గీతం పాడాలంటూ ప్రజలకు పిలుపునిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నివాస గృహాలుగా మారాల్సిన టిడ్కో గృహా ల్లోని నిర్మాణ సామాగ్రి అపహరణకు గురై ఎక్కడ చూసినా మద్యం బాటిళ్ళు దర్శనమిస్తూ అసాంఘీక కార్యకళాపాలకు నిలయంగా మారటానికి వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్య విధనాలే కారణమని మండిపడ్డారు. చంద్ర బాబునాయుడు పాలనలో 90 శాతం పూర్తైన టిడ్కో గృహాలను వైసీపీ ప్రభుత్వం గాలికొది లిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వానికి హంగూ హార్బా టాలపై ఉన్నటు వంటి శ్రద్ధ ప్రజాభ్యున్నతిపై లేదని జగన్మోహన్‌రెడ్డి అధికారాన్ని చేపట్టగానే ప్రజావేధికను కూల్చటం, టిడ్కో గృహాలను పూర్తి చేయకపోవటం, ప్రభుత్వ నిర్లక్ష్యవిధానాలను ప్రశ్నిస్తున్న వారిపై కేసు లు నమోదు చేయిస్తూ అరెస్టులు చేయిస్తుండటమే ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వ పథకాలన్నీ ప్రచారమాద్యమాల్లో ప్రకటించుకోవటానికే పరిమితమవ్వటం కారణంగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి టిడ్కో గృహాలను పూర్తిచేసి లబ్దిదారులకు అప్పగించాలని, జగనన్న కాలనీలో ప్రజ ల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలను కల్పించి ఇళ్ళపట్టాలు మంజూరైన నిరుపేదలందరికీ ప్రభుత్వమే గృహాలను నిర్మించి ఇవ్వాలని లేని పక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.



ప్ల కార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న టిడిపి టిడబ్యూ కమిటీ సభ్యులు



టిడ్కో గృహాల్లో మద్యం బాటిళ్ళు దర్శనమిస్తున్న దృశ్యం

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

## - ఫ్యాఫ్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త

ఎన్నో యేళ్లుగా ఉపాధ్యాయుల ఆర్థికపరమైన అంశాలపట్ల సీతకన్ను ప్రద ర్శిస్తోందని ఫ్యాఫ్టో రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవనంలో జరిగిన సమావేశంలోని పాల్గొన్న ఆయన మాట్లాడు తూ.. పెండిగు డిఏ అరియర్స్, పిఎఫ్ లోన్లు, ఎపిజియల్ఐ లోన్లు సంవత్సరాలైనా చెల్లించకపోవడం ఉద్యోగులను మోసగించడమే అన్నారు. మూడు పెండింగు డిఏలను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామ న్నారు. అలాగే ఆరోగ్యకార్డులు అలం కార ప్రాయంగా ఉన్నాయేతప్ప ఏ ఆసు పత్రులలో కూడా ఏ వ్యాధులకు ఉపయోగపడడం లేదన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందేలా చర్యలు తీసు కోవాలన్నారు. ఈ సమావే శంలో డిడబ్ల్యూటిఎ రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక టేషులు, ఎస్ఎల్‌టిఎ జిల్లా అధ్యక్షులు వై.ఆదిశేషయ్య, ఎపియుఎస్ రాజేం ద్రప్రసాద్, పిఇస్‌హెచ్ ఎం లక్ష్మినారాయణ, జెఎల్ పివిపి ప్రసాద్, ఎపి షేప్ నరసింహారెడ్డి, లక్ష్మి నారాయణ, జియుఎస్ రవీంద్ర, ఎన్‌టిఎ బాలసుబ్రహ్మణ్యం, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న ఫ్యాఫ్టో నేతలు

# అనంతపురం జిల్లా క్రికెట్ అసోషియేషన్ బిసిసిఐ సిఓఎల్ సికె నాయుడు ట్రోఫీ - ఆంధ్ర వి/ఎస్ గుజరాత్





క్రికెట్‌లోని పలు దృశ్యాలు

అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో

ప్రతిష్టాత్మకమైన బిసిసిఐ కోల్ సికె నాయుడు ట్రోఫీ అండర్ 25 ఇంటర్ స్టేట్ మ్యాచ్ ఆఫ్ ఆంధ్ర వి/ఎస్ గుజరాత్‌మ్యాచ్ అనంతపురం స్పోర్ట్స్ విలేజ్ ట్రోఫీగా ప్రారంభమైందని, జనవరి 25, 2023 వరకు నిరంతరంగా మ్యాచ్ జరుగుతుందని మీకు తెలియజేయడానికి మేము చాలా సంతోషిస్తున్నామని ఎడిసిఎ గౌరవ కార్యదర్శి కె.మధు ఆచారి తెలిపారు.

.ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ యొక్క గ్రేషియోస్‌తో ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రారంభించబడింది. అతను మ్యాచ్ రిఫరీ, అంపైర్‌లతో కొన్ని సంప్రదింపులు జరిపాడు. రెండు జట్లకు శుభాకాంక్షలు, కోవిడ్ మహమ్మారి తర్వాత ఇక్కడ బిసిసిఐ మ్యాచ్‌లను చూడటం పట్ల అతను తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మ్యాచ్‌కు సంబంధించి ఎడిసిఎ సభ్యులతో చర్చించారు. తరువాత మేము మ్యాచ్ అధికారులు, జట్లు, వాలెంటీర్లు, సిబ్బందితో ఒక గ్రూప్ ఫోటోను ఏర్పాటు చేశామన్నారు.

**ప్రత్యేక ప్రస్తానం :** మ్యాచ్ రిఫరీ, సునీల్ చతుర్వేది బిసిసిఐలో సీనియర్ మోస్ట్ మ్యాచ్ రిఫరీ, ఇది అతని 25వ సంవత్సరం మ్యాచ్ రిఫరీగా దాదాపు 350 మ్యాచ్‌లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా మాంఛో ఫెర్రర్ ప్రత్యేకంగా సునీల్ చతుర్వేది మ్యాచ్ రిఫరీని అభినందించారు.

**టాస్ : గుజరాత్/ఫీల్డ్ :** ఆంధ్ర తొలి ఇన్నింగ్స్ స్కోర్-70.5 ఓవర్‌లో 193/10, కెఎస్ఎన్ రాజు-49 పరుగులు 129 బంతులు 7:4, వై.సందీప్-46 పరుగులు 86 బంతులు 3:4, 2:6, కెఎస్ఎన్ రాజు 49 పరుగులు 129 బంతులు 7:4, ఎస్.తరుణ్-34 పరుగులు 48 బంతులు 7:4 గుజరాత్ బౌలింగ్-జైవీర్ సిన్హ-3/37, విశాల్ బి జైస్వాల్-3/40, ఎస్ఎం ప్రజాపతి-2/18, జై మలు సరి-2/39, గుజరాత్ బ్యాటింగ్-15 ఓవర్‌లో 54/1, ఎల్ఎం కొచెర్-25 పరుగులు 39 బంతులు 3:4 నాటౌట్, స్మిత్ పటేల్-23 పరుగులు 42 బంతులు 3:4 నాటౌట్, ఉర్విల్ పటేల్-05 పరుగులు 09 బంతులు 1:4 ఆంధ్రభౌలింగ్-కెఎస్ఎన్ రాజు-1/15.

**మ్యాచ్ రిఫరీ :** సునీల్ చేతుర్వేది, అంపైర్ సుబ్రహ్మణ్య అయ్యర్, నికిల్ మీనన్, స్కోరర్లు-టి.విజయ్ అండ్ ఆర్ చైతన్య, మీడియా విశ్లేషకులు ఎస్ఎ రహిమాన్, అశోక్..ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎడిసిఎ ప్రెసిడెంట్-పిఎల్ ప్రకాష్‌రెడ్డి, ఎడిసిఎ సెక్రెటరీ-కె.మధు ఆచారి, ఎడిసిఎ ట్రెజరర్-ఎస్.షబ్బీర్ అహ్మద్, జాయింట్ సెక్రెటరీ వి.భీమా లింగారెడ్డి, కౌన్సిలర్ ఎస్.సదక్ వలి, కోచ్‌లు గులాం ఖాదీర్, ఎస్ఎల్ఎన్ ప్రసాద్, ఎస్.నజీర్ అహ్మద్, హెచ్ రవికాంత్, పి.మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సేవకుడిగా పని చేస్తా

## - ఎపి టీచర్స్ గిల్డ్ మద్దతివ్వడంపై కృతజ్ఞతలు తెలియజేసిన ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ తనకు మద్దతు ప్రకటించడంపై ఆ సంఘ రాష్ట్ర కార్యవర్గానికి జిల్లా నాయకులకు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మీ అందరి మద్దతుతో ఉపాధ్యాయ సేవకుడిగా పనిచేసి టీచర్ల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని ఆయన తెలియజేశారు.

# వైసిపి సీనియర్ నాయకుడు మృతి

## - నివాళులు అర్పించిన ప్రభుత్వ విద్య సలహాదారుడు, ఎమ్మెల్యే



నివాళులర్పిస్తున్న సాంబ శివారెడ్డి



నివాళలర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

యల్లనూరు, జనవరి 22 ప్రభాతవార్త

మండలంలోని గడ్డంవారిపల్లి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు పందిర్లపల్లి వెంకటరామిరెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన భౌతికదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిలు గ్రామానికి చేరుకుని వెంకటరామిరెడ్డి భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు కిరణ్‌కుమార్, సర్పంచు రామాంజులరెడ్డి, వైసిపి నాయకులు ఈశ్వర్‌రెడ్డి, బాలవెంకట్‌రెడ్డి, వనం రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

తలుపుల, జనవరి 22,ప్రభాతవార్తః

యన్.పి.కుంట తలుపుల మండలాలను కలుపుతూ ఉన్న హంద్రీనీవా కాలువ పనులను ఎమ్మెల్యే పి.వి. సిద్దారెడ్డి పరిశీలిం చారు. పుంగనూర్ బ్రాంచ్ కెనాల్ నుండి యన్.పి.కుంట తలుపుల మండలాల్లోని చెరు వులకు నీటాని అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సమయాన్ని అంది పుచ్చుకొని వీలు చిక్కినప్పుడల్లా కాలువ పనులను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సూచ నలు, సల హాలిస్తూ పనులు త్వరిత గతిన పూర్తయ్యే విదంగా ముందకు తీసుకెళ్తున్నారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇప్ప టికే నీటిని కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిం ది.కాలువల్లో అక్క డక్కడా అడ్డంగా ఉన్న చెట్లు,తుండలను తొలగిస్తూ త్వరలోనే రెండు మండ లాలకు అందుబాటులో ఉన్న చెరువులకు నీటిని అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కుర్లి శివారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



హంద్రీనీవా కాలువ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

## - మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి డా.బియస్.శ్రీదేవి

అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త

జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఆదివారం బుక్క రాయ సముద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనలో సమాజం యొక్క బాధ్యత అనే అంశం మీద వక్తృత్వ, వ్యాసరచన, సాంస్కృతిక పోటీలు విద్యార్థినులకు నిర్వహించి, పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి జనవరి 24 తేదిన జిల్లా స్థాయిలో నిర్వహించే జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వనున్నట్లు మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి డా.శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాల కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రెండు రోజుల క్రితమే రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నుంచి అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. బాల్య వివాహాల నివారణ కోసం ఇక మీదట వరుడి నుంచి, వరుడి తల్లిదండ్రుల నుంచి వధువు తల్లిదండ్రుల నుంచి విడివిడిగా అంగీకార పత్రం తీసుకోవాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, యూనిసెఫ్ జిల్లా సమన్వయకర్త నాగేంద్ర, ఐసిపిఎస్ అధికారులు చంద్రకళ, నాగలక్ష్మి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కౌసల్య, కెజిబివి సిబ్బంది హసీనాబేగం, జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక.. నాటి గురువులను సత్కరించి పూర్వపు విద్యార్థులు



గురువులతో పూర్వపు విద్యార్థులు

అనంతపురం సిటీ, జనవరి 22 ప్రభాతవార్త

నగరంలోని మొదటి రోడ్డు పొట్టి శ్రీరాములు మున్సిపల్ హై స్కూల్ 10వ తరగతి పూర్వపు విద్యార్థులు 23 ఏళ్ల తర్వాత ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించి నాటి గురువులను కార్యక్రమానికి ఆహ్వానించి వారిని సత్కరించారు. 1999- 2000 సంవత్సరపు పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయికను నగర పరిధి లోని రజాక్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాటి ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు ఒకరికొకరు ఆత్మీ యంగా పలకరించుకుని వారి కుటుంబ నేపథ్యాలను ఒకరికొకరు అడిగి తెలుసుకున్నారు. 23 సంవత్సరాల తర్వాత ఒక వేదికపైకి రావడం ఆనందాన్ని ఇస్తోందని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ నాటి పాఠశాల అనుబంధాలను, అను భూతులను గుర్తు చేసుకున్నారు. నాడు తమకు విద్యా బోధనను అందించిన ఉపాధ్యాయులు వికాస్, సుబ్బ రాయుడు, జహంగీర్ బాషా, సుశీలమ్మ, గంగాధరాచారిలను పూర్వపు విద్యార్థులు ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి వారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి వేదికను ఉచితంగా అందించిన రజాక్ ఫంక్షన్ హాల్‌నిర్వాహకులు షేక్షావలి తోపాటు ప్రస్తుతం కొనసాగుతున్న నాటి పూర్వపు విద్యార్థులు డిప్యూటీ తహశీల్దారు ఈశ్వర్‌ప్రసాద్, జెఎన్ టియుఎ అపోక్స్ ప్రెసిడెంట్ శిరీష్‌రెడ్డి, మాధవి మొబైల్స్ అనిల్ కుమార్‌చౌదరి, కియా మోటార్స్ సుధాకర్‌రెడ్డి, టీచర్ కృష్ణారెడ్డి, తాడిపత్రి మున్సిపల్ అకౌంటెంట్ నాగార్జున, శ్రీధర్‌రెడ్డి, అమానుల్లా తదితరులు ముందు ఉండి ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

**కావలెను**

మడకశిర పట్టణంలోని పెనుకొండ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ భూమానంద ఆశ్రమము నందు శ్రీశ్రీశ్రీ ధనుంజయ స్వామిజీ, మాతాజీ లకు వంట చేయడానికి శ్రీ భూమానంద ఆశ్రమము బాగోగులను చూసుకోవడానికి ఆసక్తి గల వారు ఎవరైన సంప్రదించగలరు. వారికి భోజన వసతితో పాటు గౌరవ వేతనం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 7981290505